# అయ్యో..వృద్ధురాలికి ఎంత కష్టం..

**- వర్షానికి చలికి వణుకుతు కనిపించిన ముసలమ్మ**

**తుగ్గలి, ఆగస్టు 14, ప్రభాతవార్త :**
మనుమళ్ళు మనుమరాళ్ళతో సంతోషంగా గడపాల్సిన ఆవృద్ధురాలిని విధి వంచిది. రక్తం పంచుకు పుట్టిన బిడ్డలు ఉన్నారో లేదో తెలియదు. కానీ బుక్కడు బువ్వ గుక్కడు నీళ్ళ కోసం ఆ తల్లి పరుల సాయం కోసం ఎదురు చూస్తున్నది.ఎండకు ఎండుతు వానకు తడుస్తూ ఆనాధగా మారిన వృద్ధురాలి జీవితం దినదిన గండం నూరేళ్ళు ఆయుష్షుగా మారింది. ఆ అభాగ్య జీవికి మానవతా హృదయంతో స్పందించికొంత మంది అడగా నిలుస్తున్నారు. వివరాల్లోకి వెళితేతుగ్గలి మండలం జి.ఎర్రగుడి గ్రామంలోని బస్టాండు వద్ద ఒక అరుగుపై అనాధ వృద్ధురాలు రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి తడుస్తూ చలికి వణికిపోతూ ధీనంగా కూర్చోంది. రోడ్డుపై వెళ్ళేవారు ఆమెను చూసి చలించిపోయి మానవత్వంతో తినడానికి ఏదో ఒక ఆహారం పడితే తింటుంది.అనాదల కూర్చోన్న వృద్ధురాలికి ఎవరూ లేరా...ఎవరైన ఆమె వదిలి వెళ్ళారా..? అని తెలియడంలేదని చాలరోజులుగా ఆమె ఇక్కడే ఉన్నారంటూ స్తానికులు చెబుతున్నారు. నేటి దినాలలో కడుపున పుట్టిన పిల్లలే వృద్ధాప్యంలో కన్నవారిని వదిలించుకుంటున్నా రోజులివి. జీవితాంతం పిల్లల కోసం కష్టపడిన తల్లిదండ్రులు ముసలితనంలో వారి కొడుకులు బిడ్డలకు భారమవుతున్నారు. సంపాధించిన ఆస్తినంతలాక్కొని కన్నవారిని గెంటేసిన వారు కొందరైతే సాకలేమంటూ మరికొందరు..పీడ వదిలించుకోవాలని ఇంకొందరు. తల్లిదండ్రులను ఇంటి నుంచి తరిమేస్తున్నారు. మరి కొందరైతే కన్నవారనే కనికరం లేకుండా ఇతర



ప్రాంతాల్లో ఒంటరిగా వదిలేసి కసాయితనం చూపిస్తున్నారు. అధికారులు స్పంధించి మానవతా దృక్పథంతో విచారించి ఆ వృద్ధురాలిని వృద్ధాశ్రయంలో గాని ఆనాధాశ్రమంలో కానీ చేర్పించాలని స్తానికులు కోరుతున్నారు.

# సురేంద్రనాయుడు కుటుంబానికి ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా..

**ఆలూరు రూరల్, ఆగస్టు 14, ప్రభాతవార్త :**



ఆలూరు నియోజకవర్గానికి చెందిన టిడిపినాయకులు స్వర్గీయ సురేంద్రనాయుడు కుటుంబానికి రాష్ట్రముఖ్య మంత్రి నారాచంద్రబాబునాయుడు భరోసా కల్పించారు. సురేంద్రనాయుడు సోదరుడు గోపాల్ ముఖ్యమంత్రిని కలవడంతో హామీ ఇచ్చారు. సురేంద్రనాయుడు టిడిపి అభివృద్ధికోసం ఎంతో కృషి చేశారని, సామాజిక సేవా కార్యక్రమాలను పార్టీపరంగా నిర్వహించారని ముఖ్య మంత్రికి వివరించారు. ముఖ్యమంత్రి జన్మదినం రోజున ఆకాలమరణానికి గురికావడం బాధాకరమైన విషయమని, పార్టీ కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా కల్పించినట్లు గోపాల్ తెలిపారు. రాష్ట్ర ఐటిశాఖ మంత్రి నారాలోకేష్ రాష్ట్ర అధ్యక్షులు పల్లశ్రీనివాసరావును కలిసి తమ కుటుంబానికి పార్టీపరంగా న్యాయంచేసి అన్ని విధాలుగా ఆదుకోవాలని విన్నవించామన్నారు. ఇందుకు స్పందించిన పార్టీ పెద్దలు చంద్రబాబు, నారాలోకేష్, రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పాలశ్రీనివాసరావులు స్వర్గీయ సురేంద్రనాయుడు పార్టీకి చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన మృతి పార్టీకి తీరని లోటని, అలాగే కుటుంబానికి పార్టీపంగా ఎల్లప్పుడు అండగా ఉండి వారికి తగిన సహాయసహకారాలను అందిస్తామని హామీ ఇచ్చినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఓబులేసు, రవి, తదితరులు పాల్గొన్నారు.

# ఉరుకుంద ఈరన్నస్వామి వారి సన్నిధిలో ఎమ్మెల్సీ బి.టి.నాయుడు

**- పూజలు చేసి మొక్కులు తీర్చుకున్న ఎమ్మెల్సీ బి.టి.నాయుడు, కుటుంబ సభ్యులు**

**కౌతాళంరూరల్, ఆగస్టు14, ప్రభాతవార్త;**



ఎమ్మెల్సీ బి.టి.నాయుడు వారి కుటుంబ సభ్యులతో కలిసి గురువారం ఉరుకుంద ఈరన్నస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలో పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. వారికి ఆలయ అధికారులు స్వాగతం పలికి, పూలమాలలు వేసి సన్మానించారు. ఎమ్మెల్సీ బి.టి.నాయుడు మాట్లాడుతూ ఉరుకుంద ఈరన్న స్వామివారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. స్వామివారి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. దేవస్థానం డిప్యూటీ కమిషనర్ కె.వాణి, పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గూళ్యం గాదిలింగేశ్వరస్వామి ముళ్లాయి పూజ

**- పెద్ద ఎత్తున తరలివచ్చిన ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల భక్తులు**

**- స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన భక్తులు**

**హాలహర్వి, ఆగస్టు14, ప్రభాతవార్త;**



మండలంలోని గూళ్యం గ్రామంలో గురువారం శ్రీ గాదిలింగేశ్వరస్వామి ముళ్లాయిపూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ఆకుపూజలు, పంచామృతాభిషేకం, గణపతి పూజ తదితర విశేష పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఉత్సవమూర్తులను ఊరేగింపు నిర్వహించారు. సాయంత్రం స్వామివారి నామ స్మరణతో మేకులు తొక్కుతూ, నిప్పులు మింగుతూ భక్తులు భక్తిని చాటుకున్నారు. ముళ్లాయి పూజ సందర్భంగా ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి భారీగా భక్తులు తరలివచ్చారు. స్వామివారికి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు నీలాధర్, కుమార్ మాట్లాడుతూ ప్రతియేటా శ్రావణమాసంలో మూడో గురువారం రోజున స్వామివారి ముళ్లాయి పూజ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. భక్తుల కోసం ఆలయ కమిటీ సభ్యులు అన్నదానం ఏర్పాటు చేశారు.

# విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మేనేజ్‌మెంట్

**ఆదోనిలీగల్, ఆగస్టు14, ప్రభాతవార్త;**



విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నెట్ వర్క్ టవర్‌ను వెంటనే తొలగించాలని పీడీఎస్ఓ రాష్ట్ర నాయకుడు తిరుమలేష్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక కళాశాల ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెట్‌వర్క్ టవర్‌ను ఏర్పాటు చేయడం వల్ల రేడియేషన్ వల్ల విద్యార్థుల ఆరోగ్యంపై ప్రభావం చూపే ప్రమాదం ఉందన్నారు. ఆర్ట్స్ కళాశాల మేనేజ్‌మెంట్ ఇప్పటికైనా స్పందించి తొలగించాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివ, వసంత, అర్జున్, సూర్య, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# పులివెందులలో ప్రజాస్వామ్యం గెలిచింది

**- టీడీపీ నాయకులు - బాణసంచా కాల్చి సంబరాలు**

**దేవనకొండ, ఆగస్టు14, ప్రభాతవార్త ;**
కడప జిల్లా పులివెందుల, ఒంటిమిట్ట మండల జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించడంతో ప్రజాస్వామ్యం గెలించిందని టీడీపీ నాయకులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆకు వీరేష , సీనియర్ నాయకులు పింజరి మలకన్న, సర్పంచ్ మాల బండ్లయ్య, ఉప సర్పంచ్ సుభాన్, తెలుగు యువత తాలూకా అధ్యక్షులు పి.రాజాసాహెబ్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం పులివెందుల, ఒంటిమిట్ట మండల జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించడం పట్ల వారు బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. వారు మాట్లాడుతూ ప్రజలకు కూటమి ప్రభుత్వానికే మద్దతు తెలిపి అభ్యర్థులను గెలిపించారన్నారు. ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్న విషయాన్ని ప్రజలు గుర్తించారన్నారు. రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని, టీడీపీ అభ్యర్థులు గెలుపుతో ఆ ప్రాంతాల్లో అభివృద్ధి మొదలవుతుందన్నారు.టీడీపీ నాయకులు, టౌన్ ప్రెసిడెంట్ పింజారి మస్తాన్, కొండగేరి మజీద్, బి.నాగేశ్వరరావు, పి.చాంద్‌బాషా, పి.రహిమాన్, బి.రాముడు, వడ్డే గోవిందు, పి.రామాంజినేయులు, జనసేన నాయకులు కె.ఉచ్చీరప్ప, బి.రామాంజనేయులు, ఈశ్వర్ పాల్గొన్నారు.

# క్రీడా పోటీలు ప్రారంభం

**చాగలమర్రి, ఆగస్టు 14, ప్రభాతవార్త**



చాగలమర్రి పట్టణంలోని రాయల్‌కేఫ్ సమీపంలోని పిధా మైదానంలో మండల స్వర్ణకారుల సంక్షేమసంఘం ఆధ్వర్యంలో స్వర్ణకారులకు వివిధ రకాల క్రీడాపోటీలు నిర్వహించారు. ఈ పోటీలను గురువారం జిల్లా పరిషత్ పాఠశాల వ్యాయామ సంచాలకులు శ్రీనాథరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వర్ణకారుల సంక్షేమసంఘం అధ్యక్షులు ఎం.ఎస్.గౌస్‌మొహిద్దీన్ మాట్లాడుతూ మండలంలోని స్వర్ణకారులకు స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఈ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు.ఈ పోటీల్లో విజేతలకు స్వాతంత్ర్యదినోత్సవం రోజున బహుమతులు ప్రదానం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రెజరర్ సాదక్‌వలి, కార్యవర్గసభ్యులు పప్పీగౌస్, దాదాపీర్, మహబుబ్‌బాష, హుసేన్‌పీరా, తదితరులు పాల్గొన్నారు.

# హంద్రీనీవాకు స్లూయిస్ ఏర్పాటు చేయాలి

**- సీపీఎం జిల్లా నాయకులు వీరశేఖర్ డిమాండ్**

**దేవనకొండ, ఆగస్టు14, ప్రభాతవార్త ;**



మండలంలోని గుండ్లకొండ వద్ద హంద్రీనవాకు స్లూయిస్‌ను ఏర్పాటు చేసి కోటకొండ, మాచాపురం గ్రామాల వరకు రైతాంగానికి సాగునీరు అందించాలని సీపీఎం జిల్లా నాయకులు బి.వీరశేఖర్ డిమాండ్ చేశారు. గురువారం ఆ పార్టీ జిల్లా నాయకులు బి.వీరశేఖర్, మండల కమిటీ సభ్యులు అశోక్, యూసుఫ్‌బాషా, సూరి, మహబూబ్‌బాషాలతో సీపీఎం పార్టీ మండల కమిటీ బృందం పందర్లపల్లె, గుండ్లకొండ, నల్లచెలిమల, వివిధ గ్రామాల దగ్గర హంద్రీనీవా ప్రధాన కాలువను పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకులు వీరశేఖర్ మాట్లాడుతూ గుండ్లకొండ వద్ద నుంచి కోటకొండ చెరువు, మాచాపురం చెరువు వరకు కాలువ ద్వారా నీటిని తరలించడం వల్ల 12 గ్రామాల పరిధిలోని పది వేల ఎకరాలకు పైగా సాగునీరు అందించవచ్చన్నారు. పది చెరువులకు నీటిని మళ్లించవచ్చన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి ఈ దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండలాధ్యక్షులు మహేంద్ర, ఉపాధ్యక్షులు నాగేంద్ర, అనిల్‌కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వీరేంద్రనాయుడు, సీఐటీయూ నాయకులు సుధాకర్ పాల్గొన్నారు.

# వార్డన్ నిర్లక్ష్యంతోనే విద్యార్థి అదృశ్యం

**మహానంది, ఆగస్టు 14, ప్రభాతవార్తః**



వార్డన్ నిర్లక్ష్యంతోనే విద్యార్థి పారిపోయినట్లు తెలుస్తోంది. నంద్యాల జిల్లా మహానందిలో ఉన్నటువంటి గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఆత్మకూరుకు చెందిన ప్రిన్స్‌బాబు 8వ తరగతి చదువుతున్నారు. గత ఐదు రోజుల క్రితం వసతి గృహం నుండి పారిపోయాడు. నిదానంగా తెలుసుకున్న వసతి గృహం వార్డన్ చట్టుపక్కల గాలించినట్లు తెలుసో ్తంది. చివరికి ఏమిచేసేది లేక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ రాంమోహన్‌రెడ్డి అదేశాల మేరకు పోలీసులు రంగప్రవేశం చేసి గాలింపు చేపట్టారు. ప్రకాశం జిల్లా గిద్దలూరు సమీపంలోఉన్నట్లు తెలుసుకున్న పోలీసులు అక్కడికి వెళ్లి విద్యార్థిని పట్టుకొని తహశీల్దార్ రమాదేవి ఎదుట హాజరుపరిచి వార్డన్ సమక్షంలో తల్లిదండ్రులకు అప్పగించారు. ఇంతకు వసతి గృహం నుండి విద్యార్థి పారిపోవడానికి కారణమేమిటో తెలియాల్సి ఉంది. గతంలో కూడ ఇలాగే 8 మంది విద్యార్థులు పారిపోయి రైల్వేస్టేషన్‌లో ఉండగా గుర్తించి తీసుకువచ్చిన విషయం తెలిసిందే. వసతిగృహం నుండి పారిపోతుంటే గుర్తించలేకపోవడంపై వార్డన్ నిర్లక్ష్యం ఏ మేరకు ఉందో ఇట్లే అర్థం అవుతుంది. ఐటిడిఏ ఉన్నతాధికారులు విచారణ చేస్తే విద్యార్థి పారిపోవడానికి గల కారణంతో పాటు వసతిగృహంలో ఏమి జరుగుతుంది తదితర విషయాలు తెలిసే అవకాశం ఉంది.

# సొసైటీ చైర్మన్‌కు సన్మానం

**చాగలమర్రి, ఆగస్టు 14, ప్రభాతవార్త**



చాగలమర్రి మండల సొసైటీ చైర్మన్‌గా ఎంపికైన తోడేండ్లపల్లె గ్రామానికి చెందిన హుసేన్‌రెడ్డిని డైరెక్టర్లుగా ఎన్నికైన గొడిగనూరు గ్రామానికి చెందిన రామసుబ్బయ్య, నేలంపాడు గ్రామానికి చెందిన శ్రీనివాసులురెడ్డి గురువారం నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సొసైటీ కార్యాలయంలోనూతనంగా ఎన్నికైన చైర్మన్లు, డైరెక్టర్లకు తెలుగుదేశంపార్టీ నాయకులు శాలువాలు కప్పి పూలమాలలువేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ హుసేన్‌రెడ్డి మాట్లాడుతూ తనను చైర్మన్‌గా ఎన్నుకున్నందుకు ఆళ్లగడ్డ ఎంఎల్ఏ భూమాఅఖిలప్రియ, తెలుగుదేశంపార్టీ యువనాయకులు భూమాజగత్‌విఖ్యాతరెడ్డి, భార్గవరామ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. సొసైటీతరపున రైతులకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపడతానని ప్రకటించారు. టిడిపి నాయకులు నరసింహారెడ్డి, ప్రతాపరెడ్డి,బ్రహ్మాందరెడ్డి, బాబయ్య, రమణ, శేఖర్‌రెడ్డి, నాగరాజు, నరసింహులు,నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# యూరియా సరఫరా చేసి రైతులను అదుకోండి..

**: మండల సభలో యంపిపి బీమిరెడ్డి.రమాదేవి**

**కోవెలకుంట్ల, ఆగస్టు 14, ప్రభాతవార్త**
ఖరీఫ్ సీజన్‌లో రైతులకు కావల్సిన యూరియాను సరఫరాచేసి రైతులను అదుకోవాలని యంపిపి భీమిరెడ్డి రమాదేవి వ్యవసాయ అదికారులకు సూచించారు. గురువారము కోవెలకుంట్ల మండలపరిసత్ కార్యాలయంలో ఉదయం 11గంటలకు మండలాద్యక్షురాలు బీమిరెడ్డి రమాదేవి అద్యక్షతన మండల సర్వసభ్య సమావేషము నిర్వహించారు. ఈసందర్బముగా అజెండాలోని పలు అంశాలు చర్చకు రావడముతో జరిగింది. అందులో బాగంగా వ్యవసాయశాఖ గురించి ఎఓ సుదాకరరెడ్డి సభకు నివేదిక వినిపిస్తుండగా యంపిపి రమాదేవి కలుగ చేసుకుని ప్రభుత్వం నుండి వచ్చే యూరియా రైతులకు అందించాలని కోరారు. ముఖ్యంగా ఖరీఫ్ సీజన్‌లో మండల రైతులు యస్అర్‌బిసి, కెసి, కుందూ, తెలుగుగంగా వ్యవసాయ బోర్లకింద వరి పంటను సాగు చేశారని చెప్పారు. బయట మార్కెట్‌లో యూరిమా అదిక ధరకు అమ్ముతున్నారని అందుకే ప్రభుత్వం రాయితీతో అందించే యూరియాను మండలంలోని రైతులుందరికి అందించాలని కోరారు. అలాగే ఉపాదిపై చర్చకు యంపిపి మాట్లాడుతూ మీరు అందించే పండ్ల మొక్కలు ప్రయోనము శూణ్యమన్నారు. అవసరమైన రైతులకు వాటిని అందించాలని వాటిని బ్రతికించుకునే వారికి రాయితీతో వాటిని అందించాని సూచించారు. ఈకార్యక్రమంలో తహశీలుదారు పవన్‌కుమారరెడ్డి, యంపిడిఓ వరప్రసాదు, ఎఈ చెంచయ్య, అర్‌డబ్ల్యుయస్ ఎఈ సాయిత్యేజ వెలుగు ఎపియం చంద్రశేఖరు, విద్యుత్ ఎఈ అనంతరాం మిగతా శాఖల అదికారులు పాల్గొన్నారు.

# మూల్యాంకన విధానంలో పాతపద్ధతినే కొనసాగించాలి

**చాగలమర్రి, ఆగస్టు 14, ప్రభాతవార్త**




మూల్యాంకన విధానంలో పాతపద్దతినే కొనసాగించాలని ఎస్‌టియు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి శివశంకర్, మండలశాఖ అధ్యక్షులు మస్తాన్‌బాష తెలిపారు. గురువారం స్థానిక ఎస్‌టియు కార్యాలయంలో వారు మాట్లాడుతూ గతంలో పరీక్ష పేపర్లు ఇంటివద్దకు తీసుకువెళ్లి మూల్యాంకనం చేసే అవకాశం ఉండేదన్నారు. ప్రస్తుతం ఈపద్దతికి బదులు వందలాది పుస్తకాలను ఇంటికి మోసుకుని వెళ్లలేని పరిస్థితి నెలకొందన్నారు. దీంతో పాఠశాలలో మూల్యాంకనం చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గంటల బోధనా సమయాన్ని ఈ విధానం హరించివేస్తున్నదన్నారు. మార్కుల నమోదు కూడ ఉపాధ్యాయులకు పనిభారంగా మారిందన్నారు. గతంలో కేవలం ఆన్‌లైన్‌లో రిజిష్టర్లు మాత్రమే నమోదు చేసే పరిస్థితి ఉండేదన్నారు. వీటితో పాటు ఉపాధ్యాయులపై బబ్లింగ్‌అనే కొత్త పనిభారం కూడ ఏర్పడిందన్నారు. ఆన్‌లైన్ విధానంలో మాత్రమే నమోదు అయ్యేలా చేసే మిగతా పరిస్థితులను, పద్దతులను మినహాయింపు ఇవ్వాలన్నారు. పరీక్షల నిర్వహణ విధానంలో అసైన్‌మెంట్ బుక్స్ అనేకొత్త విధానం బోధన సమయాన్ని హరించేదిగా మారిందన్నారు. ఈ కొత్తవిధానం నష్టదాయకంగా మారకముందే ఈ విధానాన్ని రద్దుచేసి పాతపద్దతిలో విద్యార్థుల మూల్యాంకనాన్ని నిర్వహించి ఆన్‌లైన్‌లో కేవలం నమోదు చేసే సౌకర్యాన్ని మాత్రమే కల్పించి బోధన సమయాన్ని పెంచాలని తెలిపారు. లేకపోతే ఉపాధ్యాయులు విద్యాశాఖపై ఉద్యమించే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు సీనియర్‌నాయకులు నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, ఆర్థిక కార్యదర్శి మాబుహుసేన్, జిల్లా సహ అధ్యక్షులు మహబుబ్‌బాష, ఎస్‌టియు జిల్లా కౌన్సిలర్లు సురేషప్ప, అంబటిరాజశేఖర్‌రెడ్డి, ఉస్మాన్,వై.శ్రీను, స్వామిరెడ్డి, వై.సుబ్బారెడ్డి, ఎన్.ప్రసాద్, పి.నరసింహులు, పుట్టాలయ్య, శేషాద్రి, తదితర సంఘ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముందస్తు శ్రీకృష్ణాష్టమి, వరలక్ష్మీ వ్రతం వేడుకలు

**కర్నూలు విద్య, ఆగస్టు 14, ప్రభాతవార్త ః**



వరలక్ష్మీవ్రతం, శ్రీకృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకొని ప్రిన్సిపాల్ మహమ్మద్ అల్తాఫ్ అధ్యక్షతన గురువారం స్థానిక మాధవనగర్‌లోని నారాయణ పాఠశాలలో ముందస్తు సంబరాలు నిర్వహించారు. వేడుకలకు స్కూల్ ఎజీఎం అన్వర్ బాష ముఖ్య అతిథిగా హాజరయి పండుగల విశిష్టతను వివరించారు. వరలక్ష్మీవ్రతం స్త్రీలు అచరించే పండుగ. లక్ష్మీదేవి అనుగ్రహం కోరుతూ చేస్తారని వరలక్ష్మీవ్రతం ద్వారా లక్ష్మీదేవి అనుగ్రహంతో విద్యార్థులకు చదువులో మంచి ప్రతిభ జ్ఞాపకశక్తి లభిస్తాయన్నారు. కృష్ణాష్టమి ప్రతిఏడాది శ్రావణ మాసం కృష్ణపక్షంలో వచ్చే అష్టమి తిథినాడు గోకులష్టమి వేడుకలను ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారని గుర్తుచేశారు. మహిళా ఉపాధ్యాయునిలు భక్తిశ్రద్దలతో వరలక్ష్మీవ్రతం నిర్వహించగా చిన్నారులు శ్రీకృష్ణా గోపికల వేషధారణ అందరిని అకట్టుకున్నాయి. ఏర్పాటు చేసిన పోటీలలో చిన్నారులు ఉట్టికొట్టడానికి పోటీపడ్డారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు అకట్టుకున్నాయి. కార్యక్రమంలో వైస్ ప్రినిసపాల్ నాగేశ్వరీ పాల్గొన్నారు.

# వెల్దుర్తిలో హార్ ఘర్ తిరంగా ర్యాలీ

**వెల్దుర్తి, ఆగస్టు14, ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన వెల్దుర్తిలో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం వెల్దుర్తి ఎంపిడిఓ సుహాసినమ్మ ఆధ్వర్యంలో హార్ ఘర్ తిరంగా ర్యాలీని అధికారులతో కలిసి నిర్వహించారు.ఎంపిడిఓ కార్యాలయం నుంచి పాతబస్టాండ్ వరకు జాతీయజెండాను చేతపట్టుకొని భారత్‌మాతాకి జై అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ గురుస్వామిరెడ్డి,డిప్యూటీ ఎంపిడిఓ రవికిశోర్,ఏఓ లలిత,ఏపిఓ లక్ష్మన్న,సచివాలయం సిబ్బంది,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రావి ఆకుపై భారతదేశ పటంలో త్రివర్ణ పతాకం

**ఆదోని, ఆగస్టు 14, ప్రభాతవార్త :**




స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని కార్వన్ పేట లో నివాసముంటున్న చెన్నప్ప పార్వతీల మూడవ కుమారుడు నెహ్రూ మెమోరియల్ మున్సిపల్ ఉన్నత పాఠశాల 8వ తరగతి డి విభాగం లో చదువుతున్న విద్యార్థి జి. భరత్ కుమార్ రావి ఆకుపై భారత దేశ చిత్ర పటం అందులో మన జాతీయ జెండా ఆకృతిని తయారుచేసి అబ్బురపరిచాడు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఫయాజుద్దీన్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థి భరత్ కుమార్ ను డ్రాయింగ్ ఉపాధ్యాయుడు ఎన్. కిరణ్ ను ప్రత్యేకంగా అభినందించారు.

# 28వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**నందికొట్కూరు,ఆగష్టు 14,ప్రభాతవార్త:**
ఈ నెల 20,25 తేదీలలో ఒంగోలులో జరగబోయే సిపిఐ 28వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ నాయకులు వి.రఘురాంమూర్తి,శ్రీనివాసులు పిలుపు నిచ్చారు. గురువారం స్తానిక పార్టీ కార్యాలయంలో మహాసభల పోష్టర్లను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతు మహాఆసభలలో అర్థిథక,రాజకీయ, సామాజిక, ప్రసభుత్వాల ప్రజా వ్యతిరేకత,దేశ సమైఖ్యత,సమగ్రత కోసం,విభజన హామలు,పెండింగ్ ప్రాజెక్టులు, పారిశ్రామిక అభివద్ధి, విద్యార్థి, యువజన, శ్రామిక, మహిళా, దళిత మైనార్టీల,ప్రజా వ్యతిరేక విధానలైన అంశాల పరిష్కారం కోసం భవిషత్ ఉద్యమ కార్యాచరణ రూపొందించుకొని సమరశీల పోరాటాలకు సమాయత్తం అయ్యేందుకు మహాసభలు వేదిక కానున్నాయని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు రాముడు, ముర్తు, రహంతుల్లా,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# యువతి ఆత్మహత్య

**రుద్రవరం, ఆగస్టు 14, ప్రభాతవార్త :**



భార్యాభర్తల మధ్య చోటుచేసుకున్న స్వల్పమనస్పర్దలతో వివాహిత యువతి ఉరివేసుకుని అర్దాంతరంగా జీవితాన్నిముగించిన ఘటన మండలంలోని చందలూరు గ్రామంలో చోటుచేసుకుంది.వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని చందలూరు గ్రామానికి చెందిన ప్రసన్న(28) అనే వివాహిత యువతి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకన్నట్లు ఎఎస్ఐ బాలన్న తెలిపారు. ఆయన గురువారం మాట్లాడుతూ గ్రామానికి చెందిన ప్రసన్న భర్త ఆంజనేయులుతో ఆళ్లగడ్డలో విడుదలైన జూనియర్ ఎన్‌టిఆర్ సినిమాకు వెళ్తున్నానని చెప్పగా ఇంటివద్ద ఏ పనిచేయవు, ళ్లీ సినిమాకు వెళ్తున్నావా అని అనడంతో దంపతుల మధ్య గొడవ చోటు చేసుకుందన్నారు. దీంతో ఇంటిలోని ఇనుప దూలానికి సున్నీతో గొంతుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుందని ఎఎస్ఐ తెలిపారు. మృతురాలికి ఇద్దరు సంతానం. మృతురాలి తల్లి సుబ్బమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రుద్రవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ని కలిసిన నూతన మండల విద్యాధికారి హుస్సేన్ భాష

**పెద్దకడబూరు, ఆగస్టు 14, ప్రభాతవార్త:**



పెద్దకడబూరు మండల విద్యాధికారి గా (ఎంఈఓ 1) నూతనంగా బాధ్యతలు చేపట్టిన హుస్సేన్ భాష మంత్రాలయం ఎమ్మెల్యే బాల నాగిరెడ్డిని గురువారం మర్యాద పూర్వకంగా చేశారు మండల పరిధిలో కల్లుకుంట గ్రామంలో వైసీపీ కార్యకర్త నూతన గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే బాలనాగిరెడ్డిని ఎంఈఓ హుస్సేన్ భాష ఎమ్మార్సీ సిబ్బంది కలిశారు మండలంలో విద్యాభివృద్ధికి కృషి చేస్తూ పేద పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా చూడాలని ఎంఈఓ ను ఎమ్మెల్యే కోరారు ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ,ఉపాధ్యాయులు, సీఆర్పీలు లక్ష్మన్న ,కృష్ణ కంప్యూటర్ ఆపరేటర్ లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

# కేడీసీసీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డిని కలిసిన రమాకాంత్ రెడ్డి ..!

**: సహకార సొసైటీల అభివృద్ధికి సహకరించాలని వినతి**

**పెద్దకడబూరు, ఆగస్టు 14, ప్రభాతవార్త:**



కే డి సి సి బ్యాంక్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డిని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి పెద్దకడబూరు సొసైటీ చైర్మన్ మీసేవ ఆంజనేయులు మల్లికార్జున బొగ్గుల నరసన్న తదితర టిడిపి నాయకులు గురువారం కర్నూలు లో ఆయన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు సొసైటీల అభివృద్ధికి సహకరించి రైతులకు సొసైటీల ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని కోరారు అలాగే జిల్లా అగ్రికల్చర్ జెడి వరలక్ష్మిని కలిసి పెద్దకడబూరు మండలంలో రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నారని రైతుల అవసరాల నిమిత్తము మండలానికి మరో రెండు వందల మెట్రిక్ టన్నుల యూరియాను మంజూరు చేసి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు సొసైటీలో అన్ని రకాల వ్యవసాయ మందులు రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలు పరిష్కరించని ప్రభుత్వాలు మనకెందుకు..

– జిల్లా అధ్యక్షులు నాగేంద్రప్ప



**నంద్యాల టెక్కె, ఆగస్టు 14, ప్రభాతవార్త :** ఉద్యోగుల సమస్యలను పరిష్కరించని ప్రభుత్వాలు మనకెందుకని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కె.నాగేంద్రప్ప పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.సూర్యనారాయణ పిలుపు మేరకు టీ తాగుతూ మాట్లాడుకుందాం వినూత్న కార్యక్రమాన్ని ఈనెల 5వ తేది నుండి ప్రారంభించినట్లు నాగేంద్రప్ప తెలిపారు. కార్యక్రమంలో భాగంగా గురువారం నంద్యాలలోని రోడ్లు మరియు భవనాల శాఖ కార్యాలయంలో టీ తాగుతూ మాట్లాడుకుందాం నిర్వహించారు. ఈసందర్భంగా అధ్యక్షులు నాగేంద్రప్ప మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకులు ఉద్యోగుల బకాయిలు చెల్లించాలని ధర్నాలకు వెళితే ఉద్యోగులతోపాటు రాష్ట్ర అధ్యక్షులు సూర్యనారాయణను అరెస్టు చేసే ప్రయత్నం జరిగిందన్నారు. ఇప ్పటికే రూ.35వేల కోట్లు ఉద్యోగులకు బకాయిలు చెల్లించాల్సి ఉందని ఈ మొత్తాన్ని ఎలా చెల్లిస్తారని ఆయన ప్రశ్నించారు. అందకే జిల్లా కేంద్రాలు, పరిసర మండలాల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలను ఇళ్ల స్థలాల రూపంలో ఉద్యోగులకు వచ్చి వారికి ఇవ్వాల్సిన బకాయిలను జమ చేసుకోవడం వల్ల ఇటు ఉద్యోగుల కల ఇటు ప్రభుత్వ బకాయిలు రెండు నెరవేరుతాయని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వంపై వ్యతిరేకతో తాము ఎలాంటి కార్యక్రమాలు చేపట్టడం లేదని కేవలం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలన్న ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. గడచిన ఐదు సంవత్సరాలలో పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు ఇంతవరకు ఎలాంటి బెనిఫిట్స్ అందలేదని ప్రభుత్వం వెంటనే వారి బకాయిల చెల్లింపుకు మార్గాన్ని ఆలోచించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. సంఘం సభ్యులు శ్రీనివాసులు, ఫక్రుద్దీన్, శేఖర్, సత్యం, విజయ్‌కుమార్‌తోపాటు ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల తనిఖీలు

**వెల్దుర్తి, ఆగస్టు14, ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని వెలు ్ద్రర్తి పట్టణంలో ఎరువులు,పురుగుల మందుల దుకాణాలను రీజనల్ విజిలెన్స్ ఎన్‌పోర్స్‌మెంట్ అధికారి,ఎస్పీ డాక్టర్.శ్రీమతి కె.చౌడేశ్వరి ఆదేశాల మేరకు కర్నూలు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు వెల్దుర్తి మండల వ్యవసాయాధికారి(ఏఓ) అక్బర్‌బాషతో కలిసి గురువారం తనిఖీలు నిర్వహించారు. కర్నూలు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ కె.పవన్‌కిశోర్,కర్నూలు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్,వ్యవసాయ అధికారి యస్.విశ్వనాథ్‌లు ఏఓ అక్బర్‌బాషతో కలిసి పట్టణంలోని శ్రీ సాయిక్రిష్ణ ఫర్టిలైజర్స్,శ్రీనివాస ఆగ్రో ఏజెన్సీస్,రేణుకా మాత ఆగ్రో ఏజెన్సీస్,వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ దుకాణాలలో తనిఖీలు చేపట్టారు.దుకాణాలలో రిజిష్టర్లు,స్టాక్ బోర్డులు,లైసెన్స్‌లు,అనుమతిపత్రాలు పరిశీలించారు. గోడౌన్‌లలో ఉన్న ఎరువులు,పురుగుల మందుల నిల్వలను తనిఖీ చేశారు. యూరియా, డిఏపి ఎరువులను ఎంఆర్‌పి ధర కంటే అధిక ధరలకు విక్రయించినందున 390 బస్తాల ఎరువులు రూ.3,74,407-00 రుపాయల అమ్మకాలను నిలుపుదల చేస్తూ నిత్య అవసరాల చట్టం1955-6(ఏ)కింద కేసు నమోదు చేస్తూ ఆదేశాలు జారీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వారి వెంట మండల వ్యవసాయాధికారి అక్బర్‌బాష ఉన్నారు.

# దివ్యాంగుల పెన్షన్లు తొలగింపు

**చాగలమర్రి, ఆగస్టు 14, ప్రభాతవార్త :**



రాష్ట్రప్రభుత్వం ఇటీవల వికలాంగుల పెన్షన్ సదరన్ సర్టిఫికెట్లను తనిఖీ చేసింది. ఇందులో భాగంగా చాగలమర్రి మండలంలో 697మంది వికలాంగులకు ప్రతినెల పెన్షన్ అందేది. రాష్ట్రప్రభుత్వం వికలాంగుల సదరన్ సర్టిఫికెట్లను, వారి మానసికస్థితిని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో తనిఖీ చేశారు. ఈ తనిఖీలో 40శాతం తక్కువ ఉన్న వికలాంగుల పెన్షన్ మండలంలో 127మందిని సచివాలయాల పరిధిలో తొలగించినట్లు ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్ తెలిపారు. పెద్దవంగలి 5, ముత్యాలపాడు 8, చాగలమర్రి 4 సచివాలయంలో 1, నేలంపాడు 5, పెద్దబోధనం 8, చాగలమర్రి సచివాలయం మూడులో 13, గొడిగనూరు 6, మల్లివేముల 5, చాగలమర్రి ఒకటి సచివాలయంలో 2, చాగలమర్రి ఐదవ సచివాలయంలో 11, ముత్యాలపాడు 12, చాగలమర్రి 2వ సచివాలయంలో 4, మద్దూరు 11, డి.వనిపెంట 5, చింతలచెరువు 13,చిన్నవంగలి 9, శెట్టివీడులో 6మందిపెన్షన్లను తొలగించినట్లు ఆయన తెలిపారు. కాగా మండలంలో వికసిక్ 79, వినికిడి 97, మెంటల్లి15లోకల్టర్ 432, మానసిక 74తో మొత్తం 697కు గాను 127మంది వికలాంగుల పెన్షన్లు తొలగించినట్లు ఎంపిడిఓ తెలిపారు.

# ఘనంగా జనార్ధనస్వామి,అంజనేయ స్వాముల జీవనోద్ధరణ విగ్రహ ప్రతిష్ట

**కోవెలకుంట్ల, ఆగస్టు 14, ప్రభాతవార్త :**



మండల పరిదిలోనిసొదరదిన్నె గ్రామంలో గురువారము జనార్ధనస్వామి, అంజనేయ స్వాములు జీవనోద్ధరణ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమము ఘనంగా నిర్వహించగా ఈకార్యక్రమములో బనగానపల్లె మాజీ యంయల్ఎ కాటసాని రామిరెడ్డి పాల్గొన్ని పూజలు నిర్వహించారు. కోవెలకుంట్ల మండలంలోని సొదరదిన్నె గ్రామంలో జనార్ధనస్వామి, అంజనేయ స్వాముల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమము సర్పంచు మదుసూదనరెడ్డి సారథ్యంలో నిర్వహించగా ఈకార్యక్రమానికి మాజీ యంయల్ఎ కాటసానిరామిరెడ్డి హజరు కావడముతో అయనకు ఘనస్వాగతము పలికారు. అనంతనము అలయ అర్చకులు పూర్ణకుంబాబిషేకముతో స్వాగతముల పలికారు. ఈఅలయ నిర్మిణమునకు గుడి దర్మకర్త రిటైర్డ్ లేబర్ ఆఫీసరు అయినవై.వెంకటరామిరెడ్డి రూ 45లక్షలు విరాలంగా ఇవ్వడము జరిగిందిజ ఈసందర్బముగా అయనను శాలువ కప్పి సన్మానించారు. ఈకార్యక్రమంలో గ్రామ నాయకులు విష్ణుకాంత్‌రెడ్డియ శ్రీనివాసరెడ్డి, రవికుమారురెడ్డి నాగిరెడ్డి శివారెడ్డి కోట్ల నాగేశ్వరరెడ్డి గుండం వెంకటసుబ్బారెడ్డి గుదేటి హరీస్‌రెడ్డి పేరిశెట్టిహరికృష్ణ, బీమిరెడ్డి ప్రతాపరెడ్డి వెలగటూరు సర్పంచు యల్‌విసుదాకరరెడ్డిలు పాల్గొన్నారు.

# పులివెందుల విజయం ఒక శుభ పరిణామం

– అరుణ్ నాయక్

**అవుకు రూరల్, ఆగష్టు 14, ప్రభాతవార్తః**



మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సొంత నియోజకవర్గం పులివెందులలో నేడు వెలువడిన జడ్పీటిసీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి ఘనవిజయం సాధించడం ఒక శుభపరిణామని ప్రజాస్వామ్యం గెలిచిందని ఆంధ్రప్రదేశ్ గిరిజన కో ఆపరేటివ్ రాష్ట్ర డైరెక్టర్ అరుణ్ నాయక్ పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి 6735 ఓట్లు సాధించడం వైసీపీ అభ్యర్థికి కేవలం 683 ఓట్లు రావడం చుస్తుంటే పులివెందులలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై ఎంతటి అదరణ అభిమానాలున్నాయో మనమంతా తెలుసుకోవచ్చన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు చేస్తున్న సేవలను గుర్తించే ప్రస్తుతం పులివెందులలో కూడ తెలుగుదేశం పార్టీ గెలిచిందన్నారు.

# మిద్దె కూలీన వారికి గృహాలు మంజూరు

**గోనెగండ్ల, ఆగస్టు 14, ప్రభాతవార ;**



గత పదిరోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా గోనెగండ్ల,తిప్పనూరు గ్రామాలలో కూలీపోయిన గృహాలను గురువారం ఏఈ షేక్షావలి,హౌసింగ్ సిబ్బంది పరిశీలించారు.గత నాలుగురోజు క్రితం గోనెగండ్లలో నాయిబ్రహ్మణ కాలనీలో మంగళి శారదమ్మ మట్టి మిద్దె,మంగళవారం రాత్రి తిప్పనూరు గ్రామంలో పింజరి ఖాజాబీ మట్టిమిద్దె వర్షంకు తడిసి కూలీపోయాయి. విషయం తెలుసుకున్న హౌసింగ్ అధికారులు గురువారం ఆయా గ్రామాలలో పర్యటించి మిద్దె కూలీపోయిన వారికి ప్రభుత్వం నూతన గృహాలను మంజూరు చేసిందని అందుకు గాను పిఎంఏవై 2.0 నందు ఆన్‌లైన్ చేయడం జరిగిందని హౌసింగ్ ఏఈ షేక్షావలి తెలిపారు.

# అవయవదాత నీకు సెల్యూట్


**కోవెలకుంట్ల, ఆగష్టు 14, ప్రభాతవార్త :**



వెల్లితే కోవెలకుంట్ల మండలంలోని పెద్దకొపెర్ల గ్రామంలో శివరామసుబ్బయ్య(39) అనే వ్యక్తి ఈ నెల 10వ తేదిన తన స్నేహితులతో కలిసి దగ్గరలో ఉన్న నదికి చేపలు పట్టడానికి వెల్లారు. అయితే అక్కడ పొరపాటున కాలు జారీ పడటముతో తల పెద్ద రాయికి బలంగా తగిలి తీవ్ర గాయాలు అయ్యాయి. దీనితో అతనిని జమ్మలమడుగు ప్రభుత్వం అసుపత్రికి తలరించారు. అక్కడి వైద్యులు పరిస్తితి విషమంగా ఉండదని చెప్పడముతో అక్కడి నుండి కర్నూలుకు తరలించారు. అదే రోజులు కర్నూలులోని ఓమ్ని హస్పటల్‌లో చెర్పించి వెంటిలెటరుపై ఉంచారు. మెరుగైన చికిత్స కోసం హైసెంటరు అసుపత్రికి తీసుకోల్లాలని ఓమ్ని అసుపత్రి యాజమాన్యము సూచించంది. దీనితో అగస్టు 11వ తేదిన శివరామసుబ్బయ్యను మెడికవరన అసుపత్రికి తరలించారు. కానీ అన్ని ప్రయత్నాలు విఫలము కావడముతో అగస్టు 12న వైద్యులు బ్రెయిన్ డెడ్‌గా ప్రకటించారు. దీనితో అసుపత్రి యాజమాణ్యం జీవన్‌దాన్ అవయవదానము గురించి కుటుంబ సభ్యులకు వివరించి వారికి అవగాహణ కల్పించారువారు దైర్యంగా ఒకే చెప్పడము జరిగింది.అగ్రీన్ చానల్‌సమయంతో ఒక కిడ్నిని నెల్లూరు అపోలో అసుపత్రికి పంపారు. మరొక కిడ్నినికర్నూలు మెడికవర్ అసుపత్రిలోనే మార్పిడి చేశారు. అలాగే కాలేయము కర్నూలు కిమ్స్ అసుపత్రికి పంపారు. శివరామసుబ్బయ్య మరణిస్తు కూడా ముగ్గురిక ప్రాణదానము చేశాడు. అందుకే అవయవాల దాత నీకు షాలుట్ అంటు మగ్గురు ప్రాణాగ్రహితలు వారిర తల్లిదండ్రులు శివారమసుబ్బయ్య షాలుట్ చేశారు. అయితే అవయవాలు దానము తర్వాత బాడి 13వ తేది అర్ధరాత్రి పెద్దకొపెర్లకు చేరడముతో అయన పార్థివ దేహాన్ని గురువారము ఖననము చేశారు.

# ఎందరో వీరుల త్యాగఫలమే నేటి మనస్వేచ్ఛకు మూలం

**ఆళ్లగడ్డ, ఆగష్టు 14, ప్రభాతవార్తః**



ఎందరో వీరుల త్యాగఫలమే నేటి మన స్వేచ్ఛకు మూలమని అపుస్మా ఆళ్లగడ్డనియోజకవర్గ యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా తెలిపారు. ఆగష్టు 15న 79వ స్వాతంత్ర్య దినోత ్సవ వేడుకలను పురస్కరించుకొని భారత స్వాతంత్ర్య పోరాటంలో 1857 నుండి 1947 వరకు సంఘటనలు, ఉద్యమాల గురించి విద్యార్థులకు తెలియజేసే కార్యక్రమం గురువారం ఆళ్లగడ్డ పట్టణంలోని కెవి సుబ్బారెడ్డి డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ భూమా శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర ్బంగా విద్యార్థులు జాతీయ జెండాతో భారతస్వాతంత్ర్య పోరాటాలు ఉద్యమాల చిన్నతపటాలను ప్రదర్శిస్తు స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ దేశభక్తికి స్ఫూర్తిగా నిలిచారు. అనంతరం అపుస్మా అధ్యక్షులు టి అమీర్ బాషా మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వాములైన వివిధ ఉద్యమాలు, సంఘటనల ప్రాధాన్యం వల్ల బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా వీరులు పోరాటం చేశారన్నారు. భారతస్వాతంత్ర్యం 1947 ఆగష్టు 15 సిద్ధిదించిందని, స్వాతంత్ర్య సిద్ధికై పోరాడిన సమరయోధులను స్మరించుకొని దేశభక్తి కలిగి నవభారత నిర్మాణానికి సంకల్పం కావాలన్నారు దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పెవిధంగా మహానీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

# వసుధ ఫౌండేషన్ సేవలను కొనియాడిన బీసీ ఇందిరా రెడ

: పార్టీలకు అతీతంగా సేవలందిస్తున్న శీనయ్యకు అభినందనలుశీనయ్య ఆధ్వర్యంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి చేతులమీదుగా చెక్కులు పంపిణీ

**బనగానపల్లె రూరల్, ఆగస్టు 14, ప్రభాతవార్త:**



ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలోని పేద ప్రజలకు వసుధ ఫౌండేషన్ ద్వారా సేవలందించడం చాలా అద్భుతమని బనగానపల్లె నియోజకవర్గంలో పార్టీలకతీతంగా వసుధ ఫౌండేషన్ ద్వారా అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న రోగులను గుర్తించి వారికి వసుధ ఫౌండేషన్ ద్వారా నగదును అందించడం హర్షించదగ్గ విషయమని ఏపీ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి పేర్కొన్నారు. గురువారం నాడు తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా వాణిజ్య విభాగాల అధ్యక్షులు, వసుధ ఫౌండేషన్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు, టంగుటూరి శీనయ్య ఆధ్వర్యంలో బీసీ ఇందిరా రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. 8 మందికి రూ 45 వేల విలువచేసే చెక్కులను పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అనారోగ్యానికి గురై ఆర్థిక ఇబ్బందులు కలిగిన వారిని గుర్తించి వసుధ ఫౌండేషన్ సహకారంతో వసుధా ఫౌండేషన్ అధ్యక్షుడు మంతెన వెంకట రామరాజు సౌజన్యంతో నగదు అందించడం చాలా సంతోషకరమైన విషయమని, మంతెన వెంకటరామరాజు కుటుంబ సభ్యులు ఆయురారోగ్యంగా ఉండాలని బీసీ ఇందిరా రెడ్డి ఆకాంక్షించారు.ఆపదలో ఆదుకోవడం మానవత్వంటంగుటూరి శీన య్య ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంతోనే మానవత్వం అని బీసీ కుటుంబం కూడా ఆపదలో ఉన్న ప్రతి వ్యక్తిని ఆదుకొని సమాజసేవ చేయడం జరుగుతుందని టంగుటూరి శీనయ్య చెప్పారు. అలాగే పెండేకంటి రామన్, పెండేకంటి కిరణ్ కుమార్ కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీచర్ నాగరాజు, కోవెలకుంట ఆర్యవైశ్య సంఘం యువజన సంఘం అధ్యక్షులు కర్నాటి అభిలాష్, ముడియం సూర్య వర్ధన్ రెడ్డి, ఖాదర్, పవన్ కుమార్ రెడ్డి, గోకులదిన్నె మధుసూదన్ రెడ్డి, యువ నేత గణపం విజయభాస్కర్ రెడ్డి, కలుగొట్ల అర్జున్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# డా.టి రాజ్‌కుమార్ కుటుంబానికి అండగా నిలుస్తాం

– వర్శిటి వైస్ ఛాన్సులర్ ఆచార్య వి వెంకట బసవరావు

**కర్నూలు విద్య, ఆగస్టు 14, ప్రభాతవార్తః**

రాయలసీమ యూనివర్శిటి జూవాలజీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తు మే నెల 21న మరణించిన డాక్టర్ టి రాజ్‌కుమార్ కుటుంబానికి అండగా నిలుస్తామని వర్శిటి వైస్ ఛాన్సులర్ ఆచార్య వి వెంకట బసవరావు హామి ఇచ్చారు. యూనివర్శిటి పక్షాన గురువారం రాజ్‌కుమార్ భార్య ఉషారాణికి ఆయన రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించారు. దాంతో పాటు వర్శిటి బోధన, బోధనేతర సిబ్బందితో పాటు విద్యార్థిని విద్యార్థులు తమ వంతు సహాయంగా సేకరించిన రూ.83,800లను డాక్టర్ రాజ్‌కుమార్ భార్య ఉషారాణికి ఆచార్య బసవరావు చేతుల మీదుగా అందజేశారు. ఈకార్యక్రమంలో వర్శిటి రిజిస్ట్రర్ డా.బి విజయ్‌కుమార్ నాయుడు వర్శిటి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సివి కృష్ణారెడ్డి, బోటని జువాలజీ విభాగాధిపతి ఆచార్య ఆర్ భరత్‌కుమార్, సిడిసి ఢీన్ ఆచార్య పివి సుందరానంద్, రీసర్చ్ స్టడిస్ డైరెక్టర్ ఆచార్య సి విశ్వనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ డబ్బులు రాని రైతులకు అవకాశం

– మండల వ్యవసాయ అధికారి పవన్‌కుమార్

**గడివేముల, ఆగస్టు 14, ప్రభాతవార ;**

మండలంలో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ మొదటి విడత డబ్బులు జమ కాని రైతులు దగ్గరలోని రైతుసేవా కేంద్రానికి వెళ్లి ఫిర్యాదులు చేయాలని మండల వ్యవసాయ అధికారి పవన్‌కుమార్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ అర్హులైన ఉండి ఇంకా పథకం డబ్బులు జమ కాని రైతులు తప్పనిసరిగా రైతుసేవా కేంద్రాలకు రావాలని, వారి పథకం స్టేటస్‌ను పరిశీలించి, నగదు జమ అయ్యేలా కృషి చేస్తామని చెప్పారు. మండలంలో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ మొదటి విడత కిద 6469 మంది రైతులకు రూ.4.48 కోట్లు ఆధార్ లింక్డ్ బ్యాంకు ఖాతాలో జమ అయ్యాయన్నారు. ఈనెల 2వ తేదీన పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి చేతులమీదుగా మెగా చెక్‌ను కూడా విడుదల చేయడం జరిగిందన్నారు.

# పంట పొలాలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

**నందికొట్కూరు,ఆగష్టు 14,ప్రభాతవార్త:**



గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న ఈ వర్షాలకు క్రాప్ మీద ఫీల్డ్ డయాగ్నోస్టిక్ విజిట్ కోసం ఏరువాక కేంద్రం కర్నూలు జిల్లా వారు ప్రధాన శా స్త్రవేత్త పి.సుజాత, వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం.గిరీష్ నీట మునిగిన పొలాలను సంధర్శించారు. గురువారం మండల పరిదిలోని దామగట్ల,అల్లూరులో నీట నిండిన పంటలను పరిశీలించారు. ఈ సంధర్భంగా మొక్కజొన్న పంటలో అధిక నీటి నిల్వ నుంచి పంటను ఏవిధంగా కాపాడుకోవాలనే విషయాన్ని శాస్త్రవేత్తలు వివరిచారు.జ్ఞానో యూరియాను 4 మిల్లీలీటర్లు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని, దీనితో పాటు 5 నుంచి 10 గ్రాములు సొటాషియం నైట్రేట్‌ను కూడా కలుపుకొని పిచికారి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మడల వ్యవసాయశాఖ అధికారి పి.షేక్షావలి, గ్రామాల రైతు సేవా కేంద్రాల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# యువత సమరయోధులను స్మరించుకోవాలి

– వీసీ ఆచార్య వి వెంకటబసవరావు

**కర్నూలు విద్య, ఆగష్టు 14, ప్రభాతవార్తః**



నేటి తరం యువత స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాలని క్లస్టర్ విశ్వవిద్యాలయం ఇంచార్జీ వీసీ ఆచార్య వి వెంకటబసవరావు పేర్కొన్నారు. గురువారం క్లస్టర్ యూనివర్శిటిలో హర్ ఘర్ తిరంగ కార్య క్రమంలో భాగంగా జాతీయ జెండాను అవిష్కరించారు. అనంతరం వి వెంకటబసవరావు మాట్లాడుతూ అఖండ భారతదేశంలో ప్రజలు సంతోషంగా స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నాంటే దాని వెనుక ఎందరో మహానుభావులు, స్వాతంత్ర్య సమరయోధుల కృషి ఉందన్నారు. విద్యార్థులు సన్మార్గంలో పయనించి దేశానికి కీర్తిప్రతిష్టలు తీసుకురావాలన్నారు. రిజిస్ట్రర్ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలంటే యువత మరింత కష్టపడాల్సి ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో క్లస్టర్ యూనివర్శిటి ఢీన్‌లు అక్టర్‌బాను, నాగరాజు శెట్టి, కంట్రోలర్ అఫ్ ఎగ్జామినేషన్స్ బాలసుబ్రమణ్యం అధ్యాపకులు ఫమిదా బేగం, శ్రీనివాసులు, అనుషా, ఎల్లకృష్ణ, స్వప్నశ్రీ, షానవాజ్ బేగం, పార్వతి, గిరిజ, వాహిద్, మహమ్మద్ రాఘవేంద్రారెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ పక్కీరయ్య విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూళ్లలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**వెల్దుర్తి, ఆగస్టు14, ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని శారదవిద్యానికేతన్,శర్మాస్ యుపి పాఠశాలలో గురువారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు ముందుగానే నిర్వహించారు.ఆయా పాఠశాలల నిర్వాహకులు జలప్రతాప్, కాత్యాయినీ, రంగమణి మేడంల ఆధ్వర్యంలో విదా ్యర్థులు శ్రీ కృష్ణుడు, రాధా, గోపికల వేషాధారణలో అలరించారు. ఈ కార్యక్రమంలో శర్మాస్ యుపి పాఠశాల ఉపాధ్యాయులు దుర్గ, శిల్ప, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పార్థసారథి కి కృతజ్ఞతలు.

: కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ

**ఆదోని, ఆగస్టు 14, ప్రభాతవార్త :**



గత వారము రోజులుగా ఆదోని పట్టణంలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల వరదలు రావడము కారణముగా మా వార్డు పరిధిలోని పంజరాపోల్ కాలనీ మొత్తం నాలుగు అడుగుల నీరు ఇళ్ళలోకి వచ్చిందని కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ తెలిపారు.వార్డులో పర్యటించిన లలితమ్మ మాట్లాడుతూ మూడు రోజుల క్రితం అర్థరాత్రి వచ్చిన వర్షము వచ్చి తిండిగింజలు, బట్టలు తడిసిపోయి చాలా ఇబ్బందులు పడ్డారని కౌన్సిలర్ లలితమ్మ ఆవేదన వ్యక్తం చేశారు.వరదల వలన మా వార్డు ప్రజలు విపరీతమైన కష్టనష్టాలను ఎదుర్కొంటున్నారని వరదలు రావడానికి కారణమైన ఆవుదూడ వెంబడి విపరీతమైన చెత్తాచెదారంతో నిండిపోవడవలన వరదనీరు కాలనీలోకి వస్తుందని,ఆవుదూడ వంక వెంటనే శుభ్రం చేస్తే గాని మా ప్రజలకు రక్షణ ఉండదని ఎమ్మెల్యే పార్థసారథి దృష్టికి తీసుకువెళ్ళిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మున్సిపల్ అధికారులకు ఫోన్ చేసి కౌన్సిలర్ లలితమ్మ చెప్పే సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించడముతో స్పందించిన అధికారులు గురువారం ఇటాచీ మిషన్,జెసిబి ఏర్పాటు చేసి వంకను శుభ్రం చేస్తున్నారని లలితమ్మ సంతోషం వ్యక్తం చేశారు.సమస్యను చెప్పగానే పరిస్కరించిన ఎమ్మెల్యే పార్థసారథి కి, మున్సిపల్ అధికారులకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని లలితమ్మ తెలిపారు. బిజెపి నాయకులు వెల్లాల మధుసూధనశర్మ, దీపమ్మ, ఏసోబు, రాముడు, శంకర్ మొదలైన వారు పాల్గొన్నారు.

# 3సెంట్ల ఉచిత ఇంటి స్థలాలకు దరఖాస్తు చేసుకోండి

**హోళగుంద, ఆగస్టు 14, ప్రభాతవార్త :**

3సెంట్ల ఉచిత ఇంటి స్థలాలకు దరఖాస్తు చేసుకోవాలని కోటమ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా గురువారం వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుందని ఇందులో భాగంగా సొంత ఇల్లు లేని నిరుపేదలకు ఉచితంగా మూడు సెంట్ల ఇంటి స్థలాన్ని మంజూరు చేస్తుందని అర్హులైన పేదలు దరఖాస్తు చేసుకోవాలని తెదేపా మండల కన్వీనర్ వీరన్న గౌడ్, తెదేపా నాయకులు డిఎస్ భాష, అబ్దుల్ సుబాన్ వహీద్ లు అన్నారు. స్థానిక ఈ బి సి కాలనీ నందు తెదేపా నాయకులు కార్యకర్తలు విస్తృతంగా పర్యటించారు. అనంతరం వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలు చేస్తుందని అన్నారు. ఉచిత ఇంటి స్థలాలతో పాటు ఆగస్టు 15 నుండి కొత్త పెన్షన్లకు దరఖాస్తులు స్వీకరిస్తోందని, అర్హులైన వృద్ధులు, వికలాంగులు, వితంతువులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.అదేవిధంగా స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని అమలు చేస్తుందని అన్నారు. ప్రజలు కూటమి ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జిలాన్, సిబిఎన్ ఆర్మీ మోయిన్, వలి, శాలి అమాన్, శాలి మోయిన్,సుభాన్, ఆరిఫ్, అల్తాఫ్, చిన్నహ్యాట సర్పంచ్ హేసన్ తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటికకు స్థలాన్ని కేటాయించాలి

**తుగ్గలి, ఆగష్టు 14, ప్రభాతవార్త :**



మండలలోని కదుమకుంట్ల, లంకాయపల్లె, రోల్లపాడుతాండ, ఎల్లమ్మగుట్టతాండా గ్రామాలలో స్మశాన వాటిక స్థలాన్ని కేటాయించాలని జిల్లా కలెక్టర్ రంజిత్ బాషను కదమకుట్ల సర్పంచ్ మస్తాన్‌బీ, సర్పంచ్ గౌరవ సలహాదారుడు సుల్తాన్ కోరారు. గురువారం కర్నూలు పట్టణంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక సదస్సులో పాల్గొని కదమకుంట్ల గ్రామ పంచాయితీలోని ప్రధాన సమస్యలను తెలుపడం జరిగిందని వారు తెలిపారు. వారు మాట్లాడుతు కదుమకుంట్ల నుండి లంకాయపల్లెకు, అలాగే కదమకుంట్ల నుండి రోల్లపాడుకు రోడ్డు వేయాలని కోరామని తెలిపారు. కలెక్టర్ రంజిత్‌బాషాను శాలువలతో పూలమాలు వేసి ఘనంగా సన్మానించారు. బొజ్జులు సాహెబ్, వెంకటేశ్వర్లు, నసారుద్దీన్, సచివాలయం ఇంజనీరు రాజేష్ పాల్గొన్నారు.

# ఆస్పరిలో ఘనంగా హార్ ఘర్ తిరంగా ర్యాలీ

**ఆస్పరి, ఆగష్టు 14, ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన ఆస్పరిలో 79వ స్వాతంత్ర దినోత్సవం పురస్కారించుకొని గురువారం స్తానిక జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి అధ్యక్షతన విద్యార్థినీ విద్యార్థులు పాఠశాల నుండి హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. తహసిల్దార్ రామేశ్వర్‌రెడ్డి, ఎంపిడివో గీతావాణి ఆధ్వర్యంలో బస్టాండ్ మీదుగా చౌరస్తా, పురవీధుల గుండా ర్యాలీ చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతు ప్రజలకు జాతీయ జెండాపై అవగాహన నింపేందుకే ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు రాజేం ద్రప్రసాద్, తిరుమలరావు, ఈవోఆర్డీ విజయబాను, ఏపిఎం జనార్ధన్, ఏపివో రామకృష్ణ, పంచాయితీ కార్యదర్శి విజయరాజు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కరాటే పోటీల్లో రాణించాలి..!

**బనగానపల్లె రూరల్, ఆగష్టు 14, ప్రభాతవార్త :**



బనగానపల్లె కరాటే క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీల్లో రాణించాలని ఉమ్మడి కర్నూలు జిల్లాల మాజీ టెలికామ్ అడ్వైజరీ మెంబెర్, అరుణ భారతి సాహితీ సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు, బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి సూచించారు. ఇటీవల తిరుపతిలో జరిగిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో బనగానపల్లె జెన్ స్పోర్ట్స్ అండ్ ఆర్ట్స్ అకాడమీకి చెందిన కరాటే క్రీడాకారులు పాల్గొని తమ సత్తా చాటారు. పది మంది కరాటే క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జాతీయ స్థాయి కి ఎంపికైన కరాటే క్రీడాకారులు ఎన్. నిహారా, డి. శ్రీ దీత్య , టి. దివ్య, ఎ. నాగ సత్విక్, డి. నవదీప్ యాదవ్, ఆర్. బాలాజీ, కె. సాయి చరణ్ తేజ, ఎం. అనిల్ కుమార్, ఎం. చైతన్య రెడ్డి, ఎస్. థమీమ్ రాజా లను మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి ఘనంగా సత్కరించారు. కరాటే యొక్క ఆత్మరక్షణ ప్రయోజనాలు, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపు, అలాగే ప్రభుత్వ 3 క్రీడాకారుల రిజర్వేషన్ ప్రయోజనాలను వివరించారు. స్పోర్ట్స్ కోటా సర్టిఫికేట్ విద్యా, ఉద్యోగ అవకాశాలలో ఉపయోగం గురించి తెలియజేశారు. బనగానపల్లె ప్రాంత విద్యార్థిని , విద్యార్థులను కరాటే లో ప్రోత్సహిస్తున్న జెన్ స్పోర్ట్స్ అండ్ ఆర్ట్స్ అకాడమీ కోచ్‌లు డి. కళ్యాణ్ బాబు, ఎం. సూర్య వంశీ మాస్టర్లను బీసీ రాజారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. అలాగే కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా మరియు కరాటే అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అనుబంధంగా పనిచేస్తున్నందుకు రాష్ట్ర అధ్యక్షులు డా. కోలా ప్రతాప్ కుమార్ కు కరాటే క్రీడాకారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**NATIONAL SEEDS CORPORATION LIMITED**
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda,
Secunderabad-500017.(TG) PH: 040 -27731152, 27730635,
Mail ID- rm.secunderabad@indiaseeds.com

**NOTICE INVITING E-TENDER**

National Seeds Corporation Limited, Regional office, Secunderabad invite tenders through e-tendering for purchase of Bengal Gram NBeG 47/49/452/857/776/119 Certified seeds from reputed seed producers / suppliers. Tender Document can be downloaded from **website https://indiaseeds.enivida.com from 18.08.2025, 16.00 hrs.** The Tender fee is Rs.1180 and for further details visits our website **www.indiaseeds.com**. Tenders without Tender Fee and EMD will be rejected. Last Date for submission of online tender is 02.09.2025 till 14.00 hrs. and the date of opening technical bid is 02.09.2025 at 14.30 hrs. If opening date happens to be holiday, the tender will be opened on next working day. If any changes will be placed only on NSC web-site.

No. 1(23)/Mktg(Bengal Gram) /
NSC-HYD/2025-26/
Date: 14.08.2025

Regional Manager
National Seeds Corporation
Secunderabad

# నల్లమల మావోయిస్టు అగ్రనేత చిన్నన్న ఎన్‌కౌంటర్‌లో మృతి

: చిన్న వయస్సులోనే ఉద్యమంలోకి వెళ్లిన సుగులూరి చిన్నన్న
: చతీష్‌ఘడ్ రాష్ట్రంలో.. ఎన్‌కౌంటర్
: నల్లమల దళాదిపతి సుగులూరి చిన్న అలియాస్ విజయ్, అలియాస్ శంకర్
: ఈయనపై రూ.25లక్షల రివార్డు



**ఆత్మకూరు, ఆగస్టు14, ప్రభాతవార్త:** నల్లమల మావోయిస్టు అగ్రనేత సుగులూరి చిన్నన్న చతీష్‌ఘడ్ రాష్ట్రం రాజ్‌నంద్ గావ్ జిల్లా మదన్వాడ - కాంకర్ అటవీ సరిహద్దు ప్రాంతాలలో రెండు రోజుల క్రితం ఎన్‌కౌంటర్‌లో సుగులూరి చిన్నన్న మృతి చెందిన్నట్లు ఆ రాష్ట్రం పోలీసులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కర్నూలు - నంద్యాల ఉమ్మడి జిల్లాలోని శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండల పరిధిలోని వడ్లరామాపురం గ్రామ వాసిగా సుగులూరి చిన్నన్న కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. గత కొన్ని సంవత్సరాల నుంచి మావోయిస్టు దళాదిపతిగా పనిచేస్తు ఉన్నారు. సుగులూరి చిన్నన్న అలియాస్ విజయ్, అలియాస్ శంకర్ అనే పేరులతో అడవిబాట పట్టారు. బార్య పిల్లలను వదిలి చిన్న వయస్సులోనే రైతు సంఘం ఏరియా కమిటి అధ్యక్షుడుగా పనిచేసి 1992లో సాదారణ గ్రామ రైతు కూలీ సంఘం సభ్యుడిగా విప్లకారునిగా గుర్తింపు తెచ్చుకున్నారు. భవనాశి దళం కమెండర్‌గా వివిద పార్టీ కమిటిలలో పనిచేశారు. 2005 సంవత్సరంలో పార్టీ ఆదేశాల మేరకు చర్చలకు రావాలని పిలువు నిచ్చారు. దండకారణ్యంలోకి తరలి వెళ్లి కాంకేర్ సరిహద్దు స్పెషల్ జోనల్ కమిటి సభ్యులుగా పనిచేశారు. కర్నూలు జిల్లా నుంచి పార్టీలోకి వెళ్లిన వారిలో ఈయన చివరి వాడు. దాదాపుగా 25 సంవత్సరాలకు పైగా చిన్నన్న ఆచూకి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈయన కోసం ప్రభుత్వం రూ.25లక్షలు రివార్డును ప్రకటించింది. గత మూడు నెలల క్రితం కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కాగర్ పేరుతో చేపట్టిన మావోయిస్టుల భద్రత దళాలలు ఎన్‌కౌంటర్ చేశాయి. అప్పుడే సుగులూరి చిన్నన్న మరణించాడని దృవీకరించేందుకు చతీష్‌ఘడ్‌కు చెందిన ఇద్దరు సబ్ ఇన్స్పేక్టర్లు వడ్లరామాపురం వచ్చి చిన్నన్న గురించి ఆరా తీయడం జరిగింది. రాజ్‌నంద్ గావ్ కాంకర్ సరిహద్దు డివిజన్ అటవీ ప్రాంతంలో చురుకుగా పని చేస్తున్న సమాచారం తెలుసుకోని తాజాగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఈయన మృతి చెందిన్నట్లు కుటుంబ సభ్యులకు, పోలీసులకు చతీష్‌ఘడ్ రా ష్ట్రం పోలీసు వారు అందించారు. రెండు రోజులో చిన్నన్న మృతదేహాని కుటుంబ సభ్యులకు అప్పగించనున్నట్లు సమాచారం.

# ఆలూరుకు ధీటైన నాయకుడెవరు..!?



**ఆలూరు రూరల్, ఆగస్టు 14, ప్రభాతవార్త :** కష్టకాలంలో ప్రజలకు అండగా నిలబడే బలమైన సంకల్పంతో అధికారం చేజిక్కుంచు కున్న కూటమిప్రభుత్వ అధినాయకత్వం ఆలూరు మండలంలో తెలుగుదేశంపార్టీని సమర్ధంగా నడిపించే నాయకుడి కోసం అన్వేషణ ప్రారంభించింది. 2014నుంచి 2019 మధ్యలో వీరశైవలింగాతికి చెందిన(బిసి) వీరభద్రుడికి టికెట్ కేటాయించగా స్వల్ప మెజార్టీతో ఓటమిపాలయ్యారు. 2024లో పార్టీ అధిష్టానం ధీటైన నాయకుడు నియోజకవర్గానికి ఎవరని విచారించగా ప్రధానంగా వీరభద్రగౌడ్ పేరు వినిపించగా ఆయన పేరును ఖరారు చేశారు. అయితే గ్రూపు రాజకీయాలతో ఆలూరు టిడిపి అభ్యర్థి వీరభద్రగౌడ్ వైకాపా అభ్యర్థిపై 2వేల స్వల్ప మెజార్టీతో ఓటమి పాలయ్యారు. ఓటమి చెందినప్పటికి కార్యకర్తలను నిరుత్సాహపరచకుండ గ్రామాల్లో పర్యటించి తెలుగుదేశంపార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. మూడునెలల క్రితం ఆస్పరి మండలంలో ఇది మంచిప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, ఎంపి పత్తిపాటినాగరాజు పాల్గొన్నారు. ఆస్పరి మండలమునకు చెందిన కొందరు టిడిపి ఇంచార్జి వీరభద్రగౌడ్‌ను లేకుండ కార్యక్రమం ఎలా నిర్వహిస్తారని ఆయన అనుచరులు జిల్లా అధ్యక్షుడిపై దాడికి దిగారు. ఈ విషయంపై ఆలూరు ఆర్‌అండ్‌బి అతిథి గృహం వద్ద మీడియా సమావేశం ఏర్పాటుచేసి సాక్షాత్తూ జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి ఇంచార్జిగా ఉన్నవీరభద్రగౌడ్‌ను ఆలూరు టిడిపి ఇంచార్జి నుంచి తొలగిస్తున్నామని ప్రకటించారు. ఇటీవల అన్నా క్యాంటీన్ ప్రారంభోత్సవానికి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, ఎంపి పత్తిపాటినాగరాజు, అనంతపురం రీజినల్ చైర్మన్ నాగరాజులు ఒకే కార్యక్రమంలో భూమి పూజలో పాల్గొనడంతో కార్యకర్తలు అయోమయానికి గురయ్యారు. బిసి వర్గానికి చెందిన వీరభద్రగౌడ్‌ను అణచివేయాలనే ఉద్దేశంతోజిల్లా అధ్యక్షులు, ఎంపి కలిసికట్టుగా ఉద్దేశపూర్వకంగా అధిష్టానం ప్రమేయం లేకుండ తొలగించినట్లు ప్రచారం చేశారని ఇటు అధికారుల్లో కార్యకర్తలను నిరుత్సాహపరిచేందుకే ఇలా చేశారని ఆలూరులో కొందరు టిడిపి కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా నామినేటెడ్ పదవులు భర్తీ అవుతుంటే ఆలూరు నియోజకవర్గంలో గ్రూపు రాజకీయాల కారణంగా భర్తీకావడం లేదని కూటమినాయకులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధిష్టానం కూటమిలో భాగంగా జనసేన, బిజెపిలను గుర్తించి టిడిపి కార్యకర్తలను ఇబ్బందిపెట్టకుండ ఆలూరు నియోజకవర్గానికి ఇంచార్జిని నియమించాలని కూటమినాయకులు కోరుతున్నారు.

# విద్యుత్ కాంతుల వెలుగులో మార్కెట్ యార్డ్ కమిటీ



**కర్నూలు అర్బన్ ఆగస్టు 14 ప్రభాతవార్త :** విద్యుత్ అలంకరణలో వెలుగుతున్న కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మూడు రోజులు వెలుగు కాంతులతో నింపాలని ప్రభుత్వ ఆదేశానుసారం వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ ఆఫీసుకు విద్యుత్ కాంతులతో విరాజిల్లేలా ఎల్ఈడి లైట్లతో అందంగా అలంకరించారు. ఆగస్టు 15 జండా వందనాన్ని ఘనంగా జరిపేందుకు అన్ని విధాల సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. స్వాతంత్ర మహోత్సవంలో రైతులు, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా అధికారులు తెలిపారు

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు-ఎమ్మెల్యే

- రూ.40 లక్షలతో మరమ్మత్తులు
- ఇరిగేషన్ మంత్రిదృష్టికి తీసుకెళుతాం



**మిడుతూరు, ఆగస్టు 14, ప్రభాతవార్త:** మండల పరిధిలోని జలకనూరు మద్దిగుండం చెరువుకు రూ.40 లక్షలతో మరమ్మత్తులు చేపట్టి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని రైతులు ఆంధోళన చెందవద్దని నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. గురువారం ఎమ్మెల్యే మద్దిగుండం చెరువును సంధర్శించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతు ఈ చెరువు ద్వారా దాదాపు 6వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని, అయితే గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఈ నెల 11వ తేదీ రాత్రి గడి పడిందని ఈ విషయం తెలిసిన ఇక్కడికి చేరుకొని పరిశీలించి ఇసుక బస్తాలతో తాత్కాలిక పనులు అధికారులు చేపట్టారన్నారు. వైసిపి ప్రభుత్వంలో ఎలాంటి మరమ్మత్తులు చేపట్టక పోవడంతో నేడు భారీస్థాయిలో నిధులు వెచ్చించ వలసి వస్తున్నదని ఆయన తెలిపారు. మద్దిగుండం చెరువు గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఇరిగేషన్‌శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకెళుతున్నామని, వర్షం నీరు ఉధృతంగా ఉన్నందున పనులు చేపట్టడానికి ఇబ్బంది కరంగా ఉందని వర్షాలు తగ్గి నీటి ప్రవాహం తగ్గగానే శాశ్వతపరిష్కారం చేపడుతామని, కూటమి ప్రభుత్వం రైతులకు అన్ని విధాల అండగా ఉంటుందని, నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేలా చూస్తామన్నారు. అంతే కాక చెరువుకు దారిలేదని ఏదైన సంఘటనలు జరిగితే ఇక్కడికి రావడానికి చానల్ రోడ్డు లేదని దానిని కూడా అధికారులతో చర్చించి ప్రణాళిక తయారు చేసి రోడ్డు ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్‌శాఖ అధికారులు, స్తానిక నాయకులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో ద్వారక తిరుమల అగరుబత్తి స్టాల్స్ రద్దు..!



**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు 14, ప్రబాతవార్త** శ్రీశైలం మల్లన్న క్షేత్రంలో ద్వారక తిరుమలకు చెందిన అగరుబత్తిల ప్రవేటు స్టాల్స్‌ను రద్దుపరుస్తూ శ్రీశైలందేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావు ఉత్తర్వులను జారి చేసినట్లు విశ్వసనీయ సమాచారం. ద్వారక తిరుమలకు చెందిన అగరుబత్తిల విక్రయాల స్టాల్స్‌ను నిర్వహించు కునేందుకు టెండర్ ప్రక్రియ అనుసరించినట్లు తెలిసింది. కాగా 2023 వ సంవత్సరం జూన్ మాసం 24వ తేదిన శ్రీశైలంలో ప్రారంబించడం జరిగింది. ఈక్రమంలోనే అగర్‌బత్తి మరియు గోఆధారిత ఉత్పత్తులు తయారి చేసేందుకు శ్రీస్వామిఅమ్మవార్లకు అలంకరించిన పూలతో ఆయా ఉత్పత్తులను తయారు చేసేందుకు నిర్వహాకులు ఐదు సంవత్సరాలపాటు ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిసింది. ఒప్పందం ప్రకారం నిర్వహాకులు శ్రీశైలంలో తయారి కేంద్రం అనేది మొక్కుబడిగా ఉంచి ఇతర ర ప్రాంతాల నుండి తీసుకువచ్చి స్టాల్స్‌లో విక్రయిస్తున్నారన్నా అరోపణలు క్షేత్రంలో పలుమార్లు వేల్లువేత్తాయి. ఈ విషయంపై పలు పిడిఎఫ్ పత్రికల్లో కథనాలు వెలువడ్డ సంఘటనలు లేకపోలేదు. ఈక్రమంలోనే అగరుబత్తిల తయారి స్థానికంగా జరుపకుండా ఇతర ప్రాంతాల నుండి తీసుకోని వచ్చి నిర్వహాకులు విక్రయిస్తున్నారన్నా దానిపై జిల్లా ఉన్నాతాధికారులకు శ్రీశైలంలోని కొందరు వ్యక్తులు లిఖిత పూర్వకంగా పిర్యాదులు చేయడంతో విషయం వెలుగు చూసింది. ఈ నేపథ్యాంలోనే పిర్యాదులపై స్పందించిన జిల్లా ఉన్నాతాదికారులు విచారణకు అదేశించడంతో నిర్వహాకులు తీరును క్షేత్రస్థాయిలో ఆరా తీసి లోపాలను గుర్తించిన దేవస్థానం అధికారులు రద్దు పరచినట్లు తెలిసింది. లోపాలను గుర్తించిన దేవస్థానం దానిపై స్టాల్స్, తయారి విధానంపై నివేదికను జిల్లా ఉన్నాతాధికారులకు సమాచారంను పంపినట్లు తెలిసింది. అయితే అగరుబత్తిలు మరియు గోఆధారిత ఉత్పత్తుల నిర్వహాకులు ఒప్పందం ప్రకారం స్థానికంగా తయారి చేస్తున్నారా...? లేదా అన్నది ప్రశ్నర్థాకంగా ఉంది. దేవస్థానం స్టాల్స్‌ను రద్దు పరుస్తూ నిర్ణయం తీసుకున్న నిర్వహాకులు మాత్రం స్టాల్స్‌ను యధావిధిగా కొనసాగించడం గమనార్హం. నిర్వహాకులు న్యాయ స్థానంను అశ్రయించినట్లు తెలిసింది.

**దేవస్థానం ఈఈ వివరణ:** అగర్‌బత్తి మరియు గోఆధారిత ఉత్పత్తుల స్టాల్స్‌ను రద్దు పరిచారు అనే విషయంపై శ్రీశైలదేవస్థానం ఈఈ నరసింహరెడ్డిని ప్రబాతవార్త చరవాణీ ద్వారా వివరణ కొరగా తయారి స్థానికంగా జరుప కుండా ఇతర ప్రాంతాల నుండి ఉత్పత్తులను తీసుకోని వచ్చి విక్రయించడంపై జిల్లా ఉన్నాతాధికారులకు స్థానికులు పలువురు స్పందనలో పిర్యాదులు చేయడంతో విచారణ అనంతరం రద్దు పరిచినట్లు తెలిపారు. తదుపరి నిర్వహాలకు లకు ఉత్తర్వులను కూడా జారి చేసినట్లు తెలిపారు.

# అనుమానస్పదంగా వ్యక్తి మృతి

- కేసు నమోదు చేసిన పోలీసులు



**మంత్రాలయం, ఆగస్టు14, ప్రభాతవార్త;** మండలంలోని మాధవరం గ్రామంలో ఓ వ్యక్తి అనుమానస్పదంగా మృతి చెందినట్లు మాధవరం ఎస్ఐ విజయ్‌కుమార్ గురువారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు... గ్రామానికి చెందిన గుంటయ్య రమేష్(36) అనే వ్యక్తి ఇంట్లోనే అనుమానస్పదంగా మృతిచెందాడన్నారు. బుధవారం తన భార్య రోజు మాదిరిగానే కూలీ పనులకు వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చిందన్నారు. అయితే అప్పటికి తన భర్త కింద పడి అపస్మారక స్థితిలో ఉన్నట్లు గమనించారు. భార్య కుటుంబ సభ్యులకు సమాతచరం ఇచ్చిందన్నారు. కుటుంబ సభ్యులు గమనించే సరికి వ్యక్తి మృతిచెందినట్లు తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులు మాధవరం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశరు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

# జిల్లాలో నీటి సంరక్షణ పనులు విరివిగా చేపట్టాలి : జిల్లా కలెక్టర్




**నంద్యాల టెక్కె, 14 ఆగస్టు, ప్రభాతవార్త:** జిల్లాలో నీటి సంరక్షణ పనులు విరివిగా చేపట్టి భూగర్భ జలాలు పెంచేందుకు కృషి చేయాలని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అధికారులకు సూచించారు. భూగర్భ జలాల సంరక్షణపై గురువారం విజయవాడ సచివాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, నీటి వినియోగదారుల సంఘాల డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రాజెక్టు కమిటీ అధ్యక్షులు, నీటి పారుదలశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ రాజకుమారి, జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ, నీటి వినియోగదారుల సంఘాల డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు, నీటి పారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో నీటి పారుదలశాఖ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి భూగర్భ జలాలు పెంపొందించేందుకు కృషి చేయాలన్నారు. వర్షాకాలం ప్రారంభమైనందున జిల్లాలోని చెరువులు, కుంటలు చిన్నపాటి మరమ్మత్తులకు గురైన వెంటనే మరమ్మత్తు పనులు చేయించాలన్నారు. భూగర్భ జలాల సంరక్షణకు సాగునీటి సంఘాల అధ్యక్షులు, సభ్యులు, ఇరిగేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి భూగర్భ జలాల స్థాయి పెంపుదలకు కృషి చేయాలన్నారు. వర్షపు నీటిని నిల్వ చేయడానికి రైన్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు ప్రోత్సహించడం, చెరువుల్లో పూడికతీత పనులు, చెక్‌డ్యాంలు, ఫారం పాండ్ల నిర్మాణాలను విస్తృతంగా చేపట్టాలన్నారు. గ్రామాల్లో కురిసిన వర్షపునీటి అక్కడే ఇంకిపోయేలా పనులు చేపట్టడం ద్వారా భవిష్యత్తులో నీటి సమస్య ఉండదన్నారు. కావున అధికారులు, నీటి సంఘాల సభ్యులు నీటి ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో నీటి సంరక్షణ పనులు విరివిగా చేపట్టాలన్నారు.

# పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో పాఠశాల వద్ద పనులు

- పాఠశాల వద్ద బురదను తొలగించి చదును చేసిన కార్మికులు



**గడివేముల, ఆగస్టు14, ప్రభాతవార్త;** మండలంలోని తిరుపాడు గ్రామంలో ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పంచాయతీ కార్యదరి ్శ తులసి ఆధ్వర్యంలో గురువారం పాఠశాల వద్ద పరిశుభ్రత పనులు చేయించారు. పాఠశాల వద్ద వర్షానికి బురదమయంగా మారడంతో చిన్న కంకర, మట్టిని వేసి చదును చేయించారు. పాఠశాల వద్ద అపరిశుభ్రత లేకుండా, వర్షపునీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టారు. దీంతో గ్రామస్తులు, విద్యార్థులు పంచాయతీ కార్యదర్శికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పాఠశాల వద్ద అపరిశుభ్రత లేకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. కురుస్తున్న వర్షాల కారణంగా గ్రామంలో ఎక్కడైనా పారిశుద్ధ్యం లోపించినా తనదృష్టికి తీసుకురావాలని, వెంటనే పారిశుద్ధ్య పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.

# ఆడబిడ్డ పథకము హులక్కేనా..?

: ఆడబిడ్డ పథకము అమలుకు రాష్ట్రాన్ని అమ్మాలి..?
: మంత్రి ప్రకటనతో మహిళల్లో ఆగ్రహం పెళ్లుబిగుస్తోంది?



**కోవెలకుంట్ల, ఆగస్టు 14, ప్రభాతవార్త :** 2024 ఎన్నికల సమయంలో నాటిప్రతిపక్షనేతనేటి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు చేసిన హామీల్లో సూపరు సిక్సు పథకాలు బాగా పని చేశాయి, సూపరు సిక్సు పథకాలను నమ్మి నెల ఒక వరము అందించే జగన్‌ను కాదని కూటిమికి ఓటు వేసి బారీ సీట్లతో అదికారము అందించారు. అయితే సిక్సులో అతిముఖ్యమైన హామీ అడబిడ్డనిధి కోసం మహిళలు క్యూకట్టి మరీ గెలిపించారు. అయితే దాని అమలు చేయాలంటే రాష్ట్రాన్ని అమ్మాలని సాక్షాత్తు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెమనాయుడు చెప్పడముతో ఇక అడబిడ్డ పథకము హులెక్కేనే అంటు మహిళలు ప్రశ్నిస్తున్నారు. అలాగే ఈ మంత్రి ప్రకటన వైసిపి నాయకులకు ఒక అస్త్రంగా మారిందని చెప్పాలి. కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్సు హామీల్లో బాగంగా అడబిడ్డ నిధిపథకము ఇంత వరకుఅమలు చేయలేదని వైసిపి రక్కోలేస్తుంది. అడబిడ్డ నిధి ఇవ్వకుండా మహిళలను ముఖ్యమంత్రి నిలువెల్లా మోసము చేస్తున్నాడని వైసిపి పార్టి నాయకులు గలం విప్పుతున్నారు. 18సంవత్సరాలు పైబడి50సంవత్సరాలులోపల ఉన్న మహిళలకు అడబిడ్డ నిధి ఇవ్వకుండా మోసము చేస్తున్నారని అంటున్నారు. ఎన్నికల సమయంలో అమలు కానిహామీలు ఇచ్చి గద్దె ఎక్కిన పిదప మోసము చేస్తున్నారని మహిళలు అంటున్నారు. అడబిడ్డ నిధి ఇస్తామని ఇంటింటికి తిరిగి బాండ్లు పంచారని నేడు వాటి అమలుకు నోచుకోవడము లేదని అంటున్నారు. మహిళందరికి ఒక్కోక్కరికి నెలకు రూ 1500అంటు ఏటా రూ 18000 అదిస్తామని మామీలు ఇచ్చారు. ఈ లెక్కన ఈనిధి కింద రాష్ట్రంలో32వేల 400కోట్లు మహిళలకు వెన్ను పోటో పోడిచారని అంటున్నారు. ఈయన మంత్రి వర్గంలో ఒకరు అంటే సాక్షాత్తు వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ దీనిని అమలు చేయాలంటే అంధ్రాను అమ్మితే తప్ప అమలు చేయలేమని చెప్పడముతో ఇక ఈపథకము హులెక్కని అంటున్నారు. ప్రభుత్వం ,ప్రవేటు బాగస్వామ్యంతో పి4 కార్యక్రమం ద్వారా 2029 నాటికి పేదరికము లేకుండా చేస్తానని అప్పటికి పేదలు మిగిలితే అడబిడ్డ నిధికింద ఇచ్చే డబ్బులు పి4అనుసందానము చేసి మహిళల అదాయాన్ని పెంచే మార్గం అలోచిస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి కర్నూలో సభ వ్యాఖ్యానించారు. 2019లో వైసిపి ప్రభుత్వం నాటిముఖ్యమంత్రి జగన్ ప్రజలకు ఇచ్చిన హామీలను 99శాతము అమలు చేశారని అంటున్నారు. నేడు కూటిమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి మోసము చేస్తుందని మహిళలు అంటున్నారు. అయితే అదికారములోకి వచ్చినప్పటి నుండి ఒక్కొక్కటి అమలు చేస్తున్నారు అందులో బాగంగా ఈ నెల 15న మహిళకలు ఉచిత బస్సు పథకము అమలు చేస్తున్నారు. దీనిని కూడా ప్రభుత్వం అమలు చేయాలని అశిద్దాం

# వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా గోల్కొండ అజ్మత్‌బి




**కర్నూలు అర్బన్ ఆగస్టు 14 ప్రభాతవార్త;** కర్నూలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా గోల్కొండ అజ్మత్ బీ ఎంపిక కావటం పట్ల రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన జాబితాలో ఆమె పేరు చోటుచేసుకోవడంతో టిడిపి నాయకులు రైతులు బంధు మిత్రులు శుభాకాంక్షలు తెలిపారు. గోల్కొండ అజ్మత్ బి గౌరవ చైర్మన్ గా టీజీ భరత్ రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కు ధన్యవాదాలు తెలిపిన గోల్కొండ అజ్మత్ బి, రైతు కుటుంబంలో పుట్టిన గోల్కొండ అజ్మత్ బి, భర్త గోల్కొండ అబ్దుల్ హామీద్ ఎన్నో సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అలాంటి వ్యక్తి ఈరోజు తన వెన్నంటే ఉండి తన విజయానికి ఎంతో సహకారాన్ని అందించారని నూతన చైర్మన్ అజ్మత్ బి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "రైతుల కోసం పారదర్శక మార్కెట్ వ్యవస్థను తీసుకువస్తాననీ" ఎంపిక సందర్భంగా "రైతుల కష్టానికి తగిన మద్దతు ధర అందేలా, మార్కెట్ సౌకర్యాలను మెరుగుపరచేలా కృషి చేస్తాను" అని రైతులకు నిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించి వారికి న్యాయం జరిగేలా చేస్తానని తెలిపారు. అలాగే సీఎం నారా చంద్రబాబు నాయుడు కు , మంత్రి టీజీ భరత్ కు టిడిపి నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు రైతులకు కృతజ్ఞతలు తెలిపారు నూతన చైర్మన్ ఎంపికతో కర్నూలు మార్కెట్ అభివృద్ధికి కొత్త ఊపిరి అందుతుందని రైతులు విశ్వసిస్తున్నారు. "అజ్మత్ బీ చైర్మన్‌గా రావడం మాకు గర్వకారణం. ఆమె రైతు హితం కోసం నిజాయితీగా పని చేస్తారని మా నమ్మకం" అని స్థానిక రైతులు అంటున్నారు. అలాగే వైస్ చైర్మన్ గా శేషగిరి శెట్టి ఎన్నికవ్వడం కర్నూల్ కమిషన్ మర్చంట్ యూనియన్ వారు హర్షం వ్యక్తం చేశారు. టీజీవి ట్రేడ్ యూనియన్ అధ్యక్షులుగా ఎంతో సేవలందిస్తున్న శేషగిరి శెట్టి మార్కెట్ యార్డ్ కమిటీ వైస్ చైర్మన్ గా ఎన్నికవ్వడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# వర్షాకాలం తాగు నీరు.. జరభద్రం..!

: మనం తాగుతున్నది మంచినీరేనా!
: వ్యాపార కంపెనీ నీళ్ళల్లో నాణ్యత ఎంతో !

పంచభూతములలో ఒకటైన నీరు సహజసిద్ధంగా ప్రతిఒక్కరికి అందాల్సిన తాగునీరు సైతం అందని ద్రాక్షగా మారింది. తాగునీటిని వివిధ రకాలుగా పేరు మార్చి వ్యాపారంగా మలుచుకొంటున్నారు.. పర్యవేక్షించారచాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో మునిగితే తాగునీరు సైతం కొనుగోలు చేసే పరిస్థితి నెలకొంది.



**కర్నూలు ఆగష్టు 14 ప్రభాత వార్త ప్రతినిధి:** నీరు లేనిది మనిషి లేడు. మానవుడు నిత్యం తన శరీరానికి అవసరమైన మంచినీరు తాగకపోతే ఆదోలా ఉంటుంది. దాహం వేసినప్పుడు నీరు తాగక పోతే సొమ్మసిల్లి పడిపోతాడు. ముఖ్యంగా మండు వేసివి మనం ఇలాంటి సంఘటనలు చూస్తుంటాం. తాగు నీరు మంచిదైతే శరీరానికి ఆరోగ్యం. అది కలుషితం అయితే రోగాల పాలు. మనిషి దాహార్తిని తీర్చేందుకు నవీన కాలంలో ప్రభుత్వాలు రక్షిత మంచినీటి సరాఫరా పథకాలు అమలు చేస్తున్నాయి. నగర ప్రాంతాల నుంచి పట్టణ మరు మూల మూల గ్రామీణ పల్లెల వరకు నీటిని అందచేస్తున్నాయి. వాగులు, వంకలు, చెరువులు, నదులు, బావులను నీటి వనరులుగా వాడుకుంటున్నారు కర్నూలు పట్టణంలో తుంగభద్రా నది , కె.సి . కెనాలు, హంద్రీ నది, బావులు, బోర్ల ద్వారా మంచి నీటిని సరఫరా చేస్తున్నారు. కోడుమురు, ఎమ్మిగనూరు, మంత్రాలయం, ఆదోని, ఆలూరు, పత్తికొండ ప్రాంతాలకు తుంగభద్రా నది , ఎల్లెల్సీ, హెచ్.ఎల్.సి, హంద్రీనీవా తదితర నదులు, కాలువలు బోర్లతో సరాఫరా చేయటం జరుగుతుంది. నంద్యాల ప్రాంత పరిధిలోను కె.సి కెనాల్ , హంద్రీనీవా తెలుగు గంగ, స్థానిక వనరులతో తాగునీటి సరాఫరా జరుగుతుంది. అంతే కాకుండ స్థానికంగ ఎవరికి వారు బోర్లు వేసుకొని వాటికి ఫీల్టర్లు అమర్చికుని మంచి నీటి అవసరాలు తీర్చుకుంటున్నారు. అయితే ప్రస్తుతం వర్షాకాలం కావటంతో నీరు కలుషితం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలతో వాగులు, వంకలు నదులు పొంగి పొర్లుతున్నాయి. చెరువులు, ప్రాజెక్టులు నీటితో నిండుకుండలు తల తలలాడు తున్నాయి. అంతటా మురికి కొట్టుకుపోయి నీరు కలుషితం అయ్యే అవకాశం ఉంది. కలుషిత నీటితో అంటు వ్యాదులు ప్రబలే ప్రమాదం ఉంది. అందువల్ల మంచినీరు కోసం ప్రజలు అవగాహన పెంచు కోవాల్సిన అవసరం ఉంది. మంచినీరా? కాదా ? అని ఎలా నిర్ధారించుకోవాలి. ఒక లీటరు నీటిలో టి. డి. ఎస్ శాతం 500 నుంచి 2000, యం జి ఫ్లోరైడ్ 0.5 నుంచి 1.00, కాల్షియమ్ 75200,మెగ్నీషియం 30100, క్లోరైడ్ 2501000, నైట్రైట్ 45, సల్ఫేట్ 200400 యం.జి వరకు ఉంటేనే ఆ నీరు మంచిదని తాగేందుకు అర్హమని అర్థం లేకపోతే తాగేందుకు అర్హంకానీ కలుషిత నీరని తెలుసుకోవాలి. మనం తాగే నీటిపై ఏ మాత్రం అనుమానం వచ్చిన నీటి పరీక్షలు చేయించుకోవాలి. మనకు సమీపంలోని నీటి పరీక్షా కేంద్రాల్లో మనం తాగే నీటినివ్వాలి. కర్నూలు జిల్లాలో కర్నూలు, ఆదోని, ఆలూరు, నంద్యాల జిల్లాలో నంద్యాల , బనగానపల్లి, ఆత్మకురు , డోన్ లలో పరీక్షా కేంద్రాలు ఉన్నాయి . రూరల్ వాటర్ సప్లయ్ ఆధ్వర్యంలో ఈ పరీక్షా కేంద్రాలు నిర్వహిస్తున్నారు. నీటి సాంపిల్స్ ను తీసుకూని 600 ఋ. చెల్లించి కేంద్రాలలో ఇస్తే 13 రకాల పరీక్షలు నిర్వహించి రెండు రోజుల్లో రిపోర్టులు ఇస్తారు. అలాగే ప్రజలు తాము వాడే వాటర్ ఫిల్టర్లను 3 నెలలకోసారి మార్చుకోవాలి. నీటి సంపులను , ట్యాంకులను 3 నెలలకోసారి క్లీన్ చేయించుకోవాలి. పేరుకు పోయిన పాచి, ఫ్లోరైడ్, ఉప్పును తొలగించి బ్లీచింగ్ పౌడర్ తో శుభ్రం చేసుకోవాలి. ప్రతి మూడు నెలలకోసారి నీటి పరీక్షలు చేసుకుంటూ రక్షిత మంచినీటి ద్వార వర్షాకాలంలోనూ , మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చు. అయితే వ్యాపార కంపెనీల నీటిలో నాణ్యత ఎంత ఉందో చెప్పలేని పరిస్థితి. ఎవరు ఎంత నీరు తాగాలిరక్షిత మంచి నీరు రోజుకు ఎన్ని లీటర్ల తాగాలి అని పరిశోధకులు, వైద్యులు సూచిస్తున్నారు. ఏ వయస్సు వారు ఎంత నీరు తీసుకోవాలో వీరు సూచన ఇస్తున్నారు. 4 నుంచి 8 వయస్సువారు 1.7 లీటర్లు, 913 వయస్సు వారు రోజుకు 2.4 లీటర్లు నీరు తాగాలి. 1418 వయస్సులో వారు 3. 3 లీటర్ల 18 ఏళ్ళ పై బడిన పురుషులు 3.7 లీటర్లు, మహిళలు అయితే 2.7 లీటర్ల నీరు ప్రతి రోజు సేవించాలి. అదే బాలింతలు అయితే రోజుకు 3.8 లీటర్ల నీరు, గర్భిణులు 3 లీటర్ల నీరు ప్రతిదినం తాగాల్సి ఉంటుంది.